VISION BHARATH REPORTER
విభారె
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత నాలుగు సంవత్సరాల నుండి వెలువడుతున్న "విభారె" తెలుగు దిన పత్రికకు కర్నూలు జిల్లాలోని అన్ని మండలాల వారీగా
అనుభవజ్ఞులైన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు.
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్.
MOBILE:
9494498787,9440232308.

# విభారె
## తెలుగు దినపత్రిక
## VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి గురువారం 22-02-2024 సంపుటి : 06 సంచిక : 164 పేజీలు : 8 వెల : రూ 3-00

# డిఎస్సీపై హైకోర్టు స్టే



**ఎస్జిటి పోస్టులకు బిఎడ్ అనుమతులపై అభ్యంతరం**
**విచారణ అనంతరం స్టే విధిస్తూ ఆదేశాలు**

అమరావతి,ఫిబ్రవరి21 : సెకండరీ గ్రేడ్ టీచర్స్(ఎస్జీటీ) పోస్టుల భర్తీకి బీఈడీ అభ్యర్థుల అనుమతిపై ఏపీ హైకోర్టు స్టే విధిం చింది. ఆ అభ్యర్థులను అనుమతిం చబోమని రాష్ట్ర ప్రభుత్వం తరపున అడ్వొకేట్ జనరల్ శ్రీరామ్ ఉన్నత న్యాయస్థానానికి తెలిపారు. బీఈడీ అభ్యర్థులను ఎస్జీటీ పోస్టులకు అనుమతించడంపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. తొలుత మంగ ళవారం విచారణ చేపట్టిన కోర్టు.. బుధవారానికి వాయిదా వేసింది. బీఈడీ అభ్యర్థులను అనుమతించే రూల్పై బుధవారం స్టే విధిస్తూఆదేశాలు జారీచేసింది. మంగళవా రం జరిగిన విచారణలో ఉన్నత న్యాయస్థానం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎస్జీటీ పోస్టుల భర్తీకి బీఈడీ అభ్యర్థులను ప్రభుత్వం అనుమతించడాన్ని ప్రాథమికంగా తప్పుపట్టింది. ఈ నిర్ణయం సుప్రీంకోర్టు తీర్పునకు భిన్నంగా ఉందని స్పష్టం చేసింది. విద్యార్థులతో ప్రయోగాలు చేస్తామంటే ఒప్పుకొనేది లేదని తేల్చిచెప్పింది. ఒకానొక దశలో డీఎస్సీ నోటిఫికేషన్పై స్టే ఇచ్చేందుకుధర్మాసనం సిద్ధపడిం ది. హాల్ టికెట్లు జారీచేయవద్దని వ్యాఖ్యానించింది. అడ్వొకేట్ జనరల్ (ఏజీ) శ్రీరామ్ స్పందిస్తూ మధ్యంతర ఉత్తర్వులివ్వొద్దని అభ్యర్థించారు. హాల్ టికెట్లను ఈనెల 22 నుంచి జారీచేస్తామ న్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తరఫున కోర్టుకు వివరాలు సమర్పించేందుకు విచారణను 21కి వాయిదా వేయాలని కోరా రు. ఈ మేరకు ధర్మాసనం బుధ వారం విచారణ చేపట్టి తాజా ఆదే శాలు ఇచ్చింది. ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా భావించి విడుద లచేసిన ఏపీ డీఎస్సీ-2024కు సంబంధించి సెకండరీ గ్రేడ్ టీచర్స్ పోస్టుల భర్తీకి బీఈడీ అభ్యర్థుల అనుమతిపై ఏపీ హైకోర్టు 'స్టే' విధించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే చాలా మంది బీఈడీ అభ్యర్థులు ఎస్జీటీ పోస్టు లకు దరఖాస్తు చేసుకున్నారు. ఫీజు చెల్లింపు గడువు కూడా ఫిబ్రవరి 21తో ముగియనుంది, ఫిబ్రవరి 22 వరకు దరఖాస్తుల సమర్పణకు గడువు ఉంది. కోర్టు నుంచి స్టే ఆర్డర్ వచ్చిన నేపథ్యంలో బీఈడీ అభ్యర్థులకు ఎస్జీటీ పోస్టులకు దూరంగా పెట్టనున్నారు. అయితే ఇప్పటికే దరఖాస్తు ఫీజు రూ.750 చెల్లించిన బీఈడీ అభ్యర్థులకు ప్రభుత్వం ఫీజులను తిరిగి వాపసు చేయనుందా లేదా అనేది తెలి యాల్సి ఉంది. కోర్టు ఆదేశాలతో ఇప్పటివరకు ఎస్జీటీ పోస్టులకు దరఖాస్తు చేసుకోలేకపోయిన బీఈడీ అభ్యర్థులు ఇక దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం కుండా పోయింది. బుధవారం జరిగిన విచారణలో ఎస్జీటీ పోస్టులకు బీఈడీ అభ్యర్థులను ప్రభుత్వం అనుమతించడాన్ని హైకోర్టు ప్రాథమికంగా తప్పుపట్టింది. ఈ నిర్ణయం సుప్రీంకోర్టు తీర్పునకు భిన్నంగా ఉందని స్పష్టం చేసిం ది. విద్యార్థులతో ప్రయోగాలు చేస్తామంటే ఒప్పుకొనేది లేదని తేల్చిచెప్పింది. ఒకానొక దశలో డీఎస్సీ నోటిఫికేషన్పై స్టే ఇచ్చేందుకు ధర్మాసనం సిద్ధప డింది. హాల్టికెట్లు జారీచేయ వద్దని వ్యాఖ్యానించింది. అడ్వొకేట్ జనరల్(ఏజీ) శ్రీరామ్ స్పందిస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వొద్దని అభ్యర్థించారు. హాల్టికెట్లను ఫిబ్రవరి 22 నుంచి జారీచేస్తామన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తరఫున

## జనసంద్రంగా మారిన మేడారం

**దారులన్నీ అటే అన్నట్లుగా ప్రజల కదలిక**



ములుగు,ఫిబ్రవరి21: మేడారం జనసంద్రంగా మారిపోయింది. దారులన్నీ అటువైపే అన్నట్టుగా అక్కడి జనసందోహం అడుగులు వేస్తున్నారు. నేడు మహాజాతర ప్రారంభం సందర్భంగా సమ్మక్క-సారలమ్మల భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. దీంతో ఆలయం ప్రాంగణాలన్నీ భక్తులతో నిండిపోయాయి. భక్తులు పెద్ద సంఖ్యలో జంపన్నవాగులో పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు.కాగా మేడారం మహాజాతరకు సర్వం సన్నద్ధమైంది. బుధవారం సారలమ్మర రాకతో నాలుగు రోజుల జాతర షురూ అయ్యింది. ఈ మేరకు తెల్లవారుజాము నుంచే తల్లి కొలువైన కన్నెపల్లిలో కార్యక్రమాలు మొదలయ్యాయి. పొద్దున్నే సారలమ్మ ఆలయాన్ని శుద్ధి చేసి అలికి ముగ్గులతో అలంకరించారు. ప్రధాన పూజారి అయిన కాక సారయ్య పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం ఆదివాసీ పూజారులు రహస్య పూజలు చేస్తారు. ఈ సమయంలోనే పూజారి సారయ్యను సారలమ్మ ఆవహిస్తుంది.

## ఢిల్లీలో మరోమారు ఉద్రిక్తత

**రైతుల చలో ఢిల్లీలో బాష్పవాయు ప్రయోగం**
**చర్చలకు సిద్ధం అన్న కేంద్రమంత్రి అర్జున్ ముండా**




న్యూఢిల్లీ,ఫిబ్రవరి21 ): హస్తినలో మళ్లీ టెన్షన్ వాతావరణం నెలకొంది. రైతుల చలో ఢిల్లీ ఆందోళన బుధవారంనుంచీ మళ్ళీ ప్రారంభం కావడంతో శంభు సరిహద్దుల వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. సరిహద్దుల వద్ద మోహరించిన వేలాదిమంది రైతులు బుధవారం ఉదయం ఒక్కసారిగా ముందుకు కదలడంతో వారిని ఆపేందుకు పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు. రైతులు భారీయెత్తున పొ÷-లకెయినర్లు, బుల్ డోజర్లు, జేసీబీలతో ముందుకు కదులుతున్నారు. శంభు, ఖనౌరీ సరిహద్దుల వద్ద 14వేల మంది రైతులు 1200 ట్రాక్టర్లు, 300 కార్లు, 10 మినీ బస్సుల్లో మోహరించారు. వీరిని అడ్డుకునేందుకు ప్రభుత్వం వేలాదిమంది పోలీసులను రంగంలోకి దింపింది.23 పంటలకు ఎంఎస్పీ అమలు చేయాలని, కేంద్రం నల్లచట్టాల రద్దు సమయంలో ఇచ్చిన హామీలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. ఇదే అంశంపై కేంద్రంతో చర్చలు జరిపిన రైతు ప్రతినిధులు బుధవారం ఉదయం 11 గంటల వరకు డెడ్ లైన్ పెట్టారు. అది దాటడంతో రైతులు చలో ఢిల్లీకి పిలుపునిచ్చారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఢిల్లీ సరిహద్దులోని శంభు వద్ద ముండ్ల కంచెలు, బారికేడ్లు ఏర్పాటు చేశారు.

## నెల్లూరు జిల్లాలో వైసిపికి షాక్

**పార్టీని వీడనున్న వేమిరెడ్డి**

నెల్లూరు,ఫిబ్రవరి21 నెల్లూరు జిల్లాలో అధికార వైకాపాకు మరో షాక్ తగిలింది. ఇప్పటికే ముగ్గురు ఎమ్మెల్యేలు ఆ పార్టీని వీడగా- తాజాగా రాజ్యసభ సభ్యుడు, వైకాపా జిల్లా అధ్యక్షుడు వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి పార్టీని వీడనున్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైకాపా తరఫున నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్నట్లు జిల్లా అధ్యక్షుడిగా ఉన్నారే తప్ప.. ఆయనకు కనీస గౌరవం దక్కలేదని వేమిరెడ్డి అనుచరులు బహిరంగంగా చెబుతున్నారు. అందుకు తగ్గట్టుగానే అధిష్ఠానం అసెంబ్లీ స్థానాల్లో అభ్యర్థుల మార్పు విషయంలో ప్రాధాన్యం ఇవ్వలేదు.ఇటీవల నెల్లూరు నగర సమన్వయకర్తగా ఎం.డి.ఖలీల్ను నియమించిన విషయమై కనీస సమాచారం ఇవ్వకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. అప్పటి నుంచి వైకాపా కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న వేమిరెడ్డి.. ఆ పార్టీని వీడేందుకు సిద్ధమయ్యారు.

# మీరు సిద్ధం అంటే...మేం యుద్ధమే




**వచ్చే ఎన్నికల్లో మనదే విజయం**
**జగన్ తీరుతో రాష్ట్రం అధోగతి**
**అభివృద్ధి కోసమే బిజెపికి మద్దతు**
**జగన్ విష సంస్కృతిని నాటారు**
**కులాల మధ్య చిచ్చు పెట్టి ఆనందిస్తున్న జగన్**
**భీమవరం సభలో జనసేనాని పవన్ కళ్యాణ్**



భీమవరం,ఫిబ్రవరి21(ఆర్ఎన్ఎ): వచ్చే ఎన్నికల కోసం సీఎం జగన్ సిద్ధం అంటున్నారని.. తాము మాత్రం యుద్ధం అంటామని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. వైసీపీ ప్రభుత్వం ఓడిపోతు ందని.. అందుకు వారు సిద్ధంగా ఉ న్నారని అన్నారు. మనం గెలుస్తున్నా మని.. గెలిచి తీరుతున్నామని ప్రభుత్వాన్ని స్థాపిస్తామని పవన్ కల్యాణ్ ధీమా వ్యక్తం చేశారు. భీమవరం నియో జకవర్గ నాయకు లతో జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సమావే శం నిర్వహించారు. కుటుంబాల ను విచ్ఛిన్నం చేసే వ్యక్తి జగన్ అని.. మనుషులను విడగొట్టడం ఆయనలో ఉన్న విష సంస్కృతి అని అన్నారు. వివిధ కులాలు కొట్టుకు చావాలనేదే జగన్ నైజం అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జగన్ తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చాలా కష్టపడి రూ.వేల కోట్లు సంపాదించి పెడితే.. జగన్ తన చెల్లెలికి అన్యాయం చేశారని ఆరోపించారు. ఇద్దరు బిడ్డలకు వైఎస్ సమానంగా పంచి ఇస్తే.. అందులో చెల్లికి వాటా ఇవ్వలేదని అన్నారు. అది చాలా బాధ కలిగించే అంశం అని అన్నారు. వైఎస్ షర్మిలకు సాక్షి పేపర్, భారతి సిమెంట్లో వాటాలు ఇవ్వనే లేదని అన్నారు. సొంత చెలలెలికే అన్యాయం చేసిన వాడు.. మనకేం చేస్తారని ప్రశ్నించారు. తాను ఎవరినైనా నమ్మితే చిత్తశుద్ధితో పని చేస్తానని.. అందరితో కలిసి ఉమ్మడి లక్ష్యం సాధించాలని కోరుకుంటామని అన్నారు. డబ్బులతో ఓట్లు కొనని రాజకీయం ఉన్నప్పుడే.. నిజమైన అభివృద్ధి ఉంటుందని అన్నారు. అప్పులు తెచ్చి బటన్లు నొక్కడం ఎందుకని.. అభివృద్ధి పనులు చేసేందుకు బటన్లు నొక్కాలని సూచించారు. ' జీరో బడ్జెట్ పాలిటిక్స్ అనేవి ఈ రోజుల్లో కుదరవు. 2019 ఎన్నికల్లో నేను ఆ మాట అన్నట్లుగా చెబుతున్నారు. ఎన్నోసార్లు చెప్పాను నేను ఆ మాట అనలేదు. ఎన్నికల సంఘం కూడా ఎన్నికల ఖర్చును రూ.45 లక్షలకు పెంచింది. డబ్బులు ఖర్చు చేయకుండా ఈ రోజుల్లో కుదరదు. ఎవరికి భోజనాలు పెట్టకుండా రాజకీయాలు చేసేద్దామంటే అవదు. నాకైతే అభిమానులు వస్తారు. నాయకులకు ఇంత ముందు చెప్పా. డబ్బులు ఖర్చు పెట్టాల్సిందే. ఓట్లు కొనడంపై మీ నిర్ణయం మీదే. అందరూ దానిపై వేల కోట్లు ఖర్చు పెట్టి.. సైలెంట్ గా ఉంటారు. కనీసం 2029 తర్వాతైనా డబ్బులతో ఓట్లు కొనలేని రాజకీయం రావాలి. అప్పుడు నిజమైన (మిగతా 8లో )


# 'కుప్పం నుంచి నేను పోటీ చేస్తా'..

**ఆసక్తి రేపిన భువనేశ్వరి కామెంట్స్**

టీడీపీ అధినేత చంద్రబాబుకు కుప్పం నుంచి వరుసగా ఏడు సార్లు గెలుపొందారు. వచ్చే ఎన్నికల్లో కూడా ఆయన అక్కడ్నుంచే పోటీ చేయనున్నారు.ఈ సమయంలో నారా భువనేశ్వరి కుప్పం వేదికగా చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. చంద్రబాబుకు కుప్పంలో రెస్ట్ ఇచ్చి తాను పోటీ చేయాలని అనుకుంటున్నట్లు ఆమె పేర్కొన్నారు. 35 ఏళ్లుగా ఎమ్మెల్యేగా ఉన్న చంద్రబాబుకు కుప్పంలో ఈ సారి విశ్రాంతి ఇచ్చి..తాను పోటీ చేయాలని అనుకుంటున్నట్లు చెప్పుకొచ్చారు. దీంతో వెంటనే కార్యకర్తలు, మహిళల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.తనకు మనసులో ఈ కోరిక కలిగిందని.. చంద్రబాబు పోటీ చేయాలని ఎవరు అనుకుంటున్నారో చేతులెత్తండి అని ఆమె అడిగారు. దీంతో చాలామంది చేతులెత్తారు. తాను పోటీ చేయాలని ఎంతమంది కోరుకుంటున్నారు అని అడగ్గా..మళ్లీ అందరూ చేతులెత్తారు. అలా కుదరదు? ఎవరో ఒకరి పేరే చెప్పాలంటూ నారా భువనేశ్వరి కోరారు. అయితే, ఇది తాను సరదాగానే అంటున్నానని చెప్పారు. ప్రస్తుతం తాను చాలా హ్యాపీగా ఉన్నానని? రాజకీయాలకు తాను దూరంగా ఉంటానంటూ భువనేశ్వరి స్పష్టం చేశారు. ఎప్పుడూ సీరియస్ చర్చలే కాదు? అప్పడప్పుడు సరదాగా మాట్లాడుకోవాలని వ్యాఖ్యానించారు.



## జనమంతా జగన్తోనే.. టీడీపీ ఖాళీ ఖాయం: వైవీ సుబ్బారెడ్డి



విజయవాడ: రాజ్యసభ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని క్లీన్ స్వీప్ చేశా మని.. వచ్చే ఎన్నికల్లో ఇదే పరిస్థితి కొనసాగు తుందని వైఎస్ఆర్ కాం గ్రె స్ పార్టీ ఉ త్తరాం ధ్ర సమ న్వయకర్త వైవీ సుబ్బారెడ్డి తెలిపారు.రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికైన ఆయన బుధవారం ఉదయం అసెంబ్లీలో ఎన్నికల రిటర్నింగ్ అధికారినుంచి ధ్రువపత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం సంతోషంగా ఉందన్నారు. టీడీపీని పెద్దల సభలో ఖాళీ చేశామని, మొత్తం స్థానాలు వైఎస్సార్ కాంగ్రెస్ క్లీన్ స్వీప్ చేసిందని తెలిపారు. ఒక్కొక్క సభలో టీడీపీని ఖాళీ చేస్తున్నామని.. త్వరలో లోక్సభ, శాసనసభలో కూడా క్లీన్ స్వీప్ చేస్తామని చెప్పారు.రాజ్యసభ ఎన్నికల్లో సంఖ్యా బలం లేకపోయినా ప్రతిపక్ష టీడీపీపోటీ చేయాలని భావించిందని కానీ తమ ఎమ్మెల్యేలు అందరూ సీఎం జగన్ పట్ల విశ్వాసంతో ఉండటంతో తాము ఏకగ్రీవంగా గెలవగలిగామని పేర్కొన్నారు.

# సంపాదకీయం

గురువారం 22-02-2024

## ప్రజలను వెంటాడుతున్న విద్యుత్ పాపాలు !

మసిపూసి మారేడుకాయ చందంగా ఇప్పుడు విద్యుత్ వ్యవస్థ తయారయ్యింది. గత ప్రభుత్వం నిరంతర విద్యుత్ పేరుతో ఊదరొగట్టింది. లోపాలు బయటకు రాకుండా...లోపాల వార్తలను ప్రచురించకుండా కట్టడి చేయించింది. ఇప్పుడేమో గతంలో అధికారంలో ఉన్న పార్టీ గగ్గోలు పెడుతున్నది. విద్యుత్ అందక ఆందోళనలు చేసిన రైతులు అప్పుడూ ఉన్నారు..ఇప్పుడు కూడా ఉన్నారు. ఇప్పుడు అవే వార్తలను బలంగా ప్రచారం చేస్తున్న తీరు గత పాలకుల దుర్నీతిని తెలియచేస్తోంది. అప్పులు చేసి విద్యుత రంగాన్ని కుప్ప చేసిన వారు ఇప్పుడు మొసలు కన్నీరు కారుస్తున్నారు. నిజానికి విద్యుత్ బిల్లులు....విద్యుత్ కోతలు ముందునుంచీ తెలుగు రాష్ట్రాలను అతలాకుతలం చేస్తున్నాయి. ఇరు తెలుగు రాష్ట్రాల్లో వివిధ విద్యుత్ సమస్యలు వేధిస్తున్నాయి. గతంలో ప్రభుత్వాలు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోలేదు. తెలంగాణలో బెటర్‌మెంట్ ఛార్జీలతో షాక్‌లు ఇచ్చారు. విద్యుత్ ఛార్జీలను విపరీతంగా పెంచేశారు. ఇక ఎపిలో వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగించడంతో పాటు..విద్యుత్ కోతలు ఆందోళనకు గురి చేస్తున్నాయి.. ఛార్జీల పెంపు ఇప్పటికే తడిసి మోపెడు చేశారు. తెలంగాణలో 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెప్పినా నష్టాలను తట్టుకోలేని విధంగా తయారు చేశారు. గత కెసిఆర్ ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాలు ఆందోళన కలిగించేలా ఉన్నాయి. వినియోగదారులకు దిమ్మతిరిగేల బిల్లులు వస్తున్నాయి. ఒక్కసారిగా వేల రూపాయల విద్యుత్ బిల్లులు చూసి వినియోగదారులు షాక్‌కు గురవుతున్నారు. కోలుకోలేని విధంగా విద్యుత్ చార్జీలు అప్పుడే పెంచేసారు.. విద్యుత్ వినియోగంలో పెరిగిన లోడ్‌కు సంబంధించి డెవలప్‌మెంట్ చార్జీల రూపంలో సెక్యూరిటీ డిపాజిట్‌లు వసూలు చేయడం ఆందోళన కలిగిస్తోంది. దీనిని కొత్తగా వచ్చిన ప్రభుత్వం సవరించాల్సి ఉంది. గత ఏడాది నుంచే ఈ డెవలప్‌మెంట్ చార్జీలు కట్టాలంటూ బిల్లుల కింద సూచించినప్పటికీ వినియోగదారులు గమనించలేకపోతున్నారని విద్యుత్ శాఖ అధికారులు చెబుతున్నారు. దీనికి సంబంధించి బిల్లుల్లోనే కలిపి ప్రస్తుతం ఇవ్వడంతో బిల్లులు అధికంగా వచ్చాయంటున్నారు. కిలోవాట్ లోడ్ జీఎస్‌టీతో కలుపుకుని సుమారు రూ.1500 డెవలప్‌మెంట్ చార్జీలు వడ్డించినట్లు నాటి విద్యుత్‌శాఖ అధికారులు చెప్పారు. బాయిలకాడ మీటర్లు పెట్టమని చెబుతూ వచ్చిన కెసిఆర్..ఇలా గృహ వినియోగదారులపై ఎడాపెడా ఛార్జీలు వేసి ముక్కు పిండి వసూలు చేయిం చారు. ఘనత వహించిన పాలకుల కాలంలో వందల్లో వచ్చే బిల్లులు వేల రూపాయల్లో వచ్చాయి. డెవలప్‌మెంట్ చార్జీల పేరుతో అదనపు బాదుడు సామాన్య, మధ్య తరగతి ప్రజలను షాక్‌కు గురిచేసాయి. ఇళ్లలో ప్రతినెల రూ.200 నుంచి రూ.500లోపు విద్యుత్ బిల్లులు వస్తుండేవి. డెవలప్‌మెంట్ చార్జీలు ఒక్కసారి మాత్రమే వస్తాయని అవి తప్పనిసరిగా కట్టాల్సి ఉంటుందని విద్యుత్‌శాఖ అధికారులు పేర్కొన్నారు. ఈ భారం ఇప్పటికీ పడుతూనే ఉంది. ఇక ఎపిలో పరిస్థితి మరోలా ఉంది. పల్లెల్లో ఎప్పుడంటే అప్పుడు విద్యుత్ కట్ అవుతోంది. 9గంటల వ్యవసాయ విద్యుత్ అమలు కావడం లేదని రైతులు వాపోతున్నారు. విద్యుత్ కోసం రాత్రిళు రైతులు పొలాల వద్ద పడిగాపులు పడుతున్నారు. లోడ్ పెరగడమే కారణం అంటున్న అధికారులు జిల్లాల్లో అనధికార విద్యుత్ కోతలు అమలు చేస్తున్నారు. కరెంటు ఎప్పుడు వస్తుందో ... ఎప్పుడు పోతుందో తెలియక ప్రజలు అల్లాడుతున్నారు. ముఖ్యంగా సమాచారం ఇచ్చేవారు లేకపోవడం తో విద్యుత్ మోటార్ల వద్ద రైతులకు కాలం గడుపుతున్నారు. వేసవి ప్రారంభం కాకుండానే ఇలా ఉంటే మున్ముందు పరిస్థితి ఎలా ఉంటుందోనని ఆందోళన చెందుతున్నారు. ఎన్నికల కాలం కావడంతో పట్టించుకునే వారు కరువయ్యారు. చిన్న పరిశ్రమలకూ విద్యుత్ కష్టలు తప్పడం లేదు. వారబంది అమలు చేస్తుండటం వల్ల పూర్తిస్థాయిలో వరిసాగుకు నీరు అందటం లేదు. రాత్రిపూట ఫీడర్లు, సబ్‌స్టేషన్ల వారీగా కరెంటు ఇవ్వడంతో రైతులు వంతుల వారీగా రాత్రిపూటే పొలాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. ఇకపోతే గ్రామీణ ప్రాంతాల్లో అనధికార విద్యుత్ కోతలను అమలు చేశారు. ముఖ్యంగా విద్యుత్ వినియోగం అనూహ్యంగా పెరిగిన సందర్భాల్లో గృహ విద్యుత్ వినియోగదారులకు సాయంత్రం, రాత్రి సమయాల్లో గంటనుంచి రెండుగంటల పాటు అనధికార కోతలు విధిస్తున్నారు. విద్యుత్ లోడ్ పెరిగిన సమయంలో అందుకు అనుగుణంగా డివిజన్ల వారీగా కోతలు విధిస్తున్నారు. రాబోయే రోజుల్లో ఈ కోతలు మరింత పెరిగే అవకాశముందని అధికార వర్గాల సమాచారం. వ్యవసాయ సర్వీసులకూ గంటనుంచి రెండు గంటలపాటు అనధికార కోతలు అమలు చేస్తున్నారు. వ్యవసాయ అవసరా లకు పగటిపూట 9 గంటల పాటు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్న ప్రభుత్వ ప్రకటనలు క్షేత్రస్థాయిలో అమలు కావటం లేదు. పరిశ్రమలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండటం లేదని చెబుతున్నప్పటికీ చిన్నతరహా పరిశ్రమలకు కోతల బెడద తప్పటం లేదు. దీనితో రైతులకు తీవ్ర ఇక్కట్లు తప్పడం లేదు. రబీలో మొక్కజొన్న, జొన్న పంటలూ అధికంగా సాగు చేస్తున్నారు. ఈ పరిస్థితిలో 5గంటలకే కుదిస్తే ఎలాగని రైతులు మండిపడుతున్నారు. గ్రామీణ ప్రాంతంలో 5 గంటల నుంచి 8 గంటలపాటు విద్యుత్ కోత విధిస్తున్నారు. దీంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలు గ్రామాల్లో లోవోల్టేజ్ సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారు. వ్యవసాయపంపు సెట్లకు ఉదయం 9గంటల విద్యుత్ సరఫరా చేయాల్సివుంది. అది సక్రమంగా అమలు కాకపోవడంతో మొక్కజొన్న, తెల్లజొన్న, అపరాల సాగుకు వ్యయ ప్రయాసలకోర్చి నీరు పెట్టుకోవాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు

## ఈనాడు కార్యాలయం పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి :ఏపీడబ్ల్యూజేఎఫ్



డిఎస్పీ షేక్ షర్ఫుద్దిన్ కు వినతిపత్రం అందజేస్తున్న జర్నలిస్టులు




డిప్యూటీ తహసిల్దార్ రాజీవ్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న జర్నలిస్టులు

ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 21 విభారె న్యూస్ :- కర్నూలులో ఈనాడు కార్యాలయం పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ తాలూకా అధ్యక్షులు కరణం శ్రీనివాసరావు, రాష్ట్ర సభ్యులు ముల్లా నిజాముద్దీన్, కోశాధికారి నాగరాజుడిమాండ్ చేశారుమంగళవారం పట్టణం లోని తాసిల్దార్ కార్యాలయం ముందు కర్నూల్ లో ఈనాడు కార్యాలయం పైజరిగిన దాడికి నిరసన గా ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ధర్నా నిర్వహించారు. అనంతరం ఉప తహసిల్దార్ రాజీవ్ రెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. ఆనంతరం డిఎస్పీ షేక్ షర్ఫుద్దిన్ జర్నలిస్టులు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ కర్నూల్ లో ఈనాడు కార్యాలయం పై పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అనుచరులు దాడి చేయడం సమంజసం కాదన్నారు. పత్రికల్లో వార్తలు వస్తే ఖండనలు ఇవ్వాలని ,లేదా కోర్టును ఆశ్రయించాలని భౌతిక దాడులకు పాల్పడడం సమంజసం కాదన్నారు. ప్రభుత్వానికే ప్రజలకు వారదులుగా పనిచేసే ఫోర్త్ స్టేట్ అయిన జర్నలిజంపైదాడులకుపాల్పడడంసమంజసం కాదన్నారు. ఈనాడు కార్యాలయం పై దాడి చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, సర్దార్, ప్యాపిలి ప్రసాద్ , మొహిద్దిన్ , టీవీఎస్ వి ప్రసాద్ , సురేష్ , డిడి 8 బాషా,హుస్సేన్ బాషాతో పాటు జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు ఓబులం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 158 కోట్లతో నిర్మించిన అమృత్ శాశ్వత నీటి పథకం ప్రారంభం

**ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి**



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 21-నంద్యాల ప్రజల దాహార్తిని తీర్చేందుకు 158కోట్ల రూపాయలతో నిర్మించిన అమృ త్ నీటి పథకాన్ని బుధవారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి ప్రారంభించారు. వెలుగోడు రిజర్వాయర్ నుండి నీటిని ఫ్లోటింగ్ పాంటూన్ సిస్టం ద్వారా డెడ్ స్టోరేజ్ నుండి నీటిని తీసుకొని పైపైన్ల ద్వారా నంద్యాలకు చేర్చి ఫిల్టర్ బెడ్ల ద్వారా నీటి శుద్ధి చేసి త్రాగునీటిని సరఫరా చేయడం జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొట్ట మొదటి సారిగా చేపడుతున్న శాశ్వత నీటి పథకం. ఈ పథకం ద్వారా నంద్యాల పట్టణ మరియు పరిసర గ్రామాల ప్రజలకు శాశ్వత నీట సమస్య పరిష్కారం కావడం సంతోషంగా ఉందని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ డా.శ్రీనివాసులు, ఏపీఎస్పీడ సీఎల్ డైరెక్టర్ డా. శశికళరెడ్డి, దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, ఆర్డీఓ మల్లికార్జునరెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగిశెట్టి, పాంషావలి, మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి,శిల్ప మహిళా సాహకార్ బ్యాంక్ చైర్పర్సన్ నాగిని రవి సింగారెడ్డి, హాజర య్యారు. ఈ సందర్భంగా మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి మాట్లాడుతూ... నంద్యాల ప్రజల దాహార్తిని తీర్చేందుకు శాశ్వత ప్రాతిపదికన 158కోట్ల రూపాయల వ్యయంతో దాదాపు 35 కిలోమీటర్ల దూరం నుండి వెలుగోడు రిజర్వాయర్ నుండి 30ఎంఎలీ నీటి సామర్థ్యంతో నూతన విధానంలో ఫ్లోటింగ్ పాంటూన్ ద్వారా పంపింగ్ చేసి నంద్యాలలో ఫిల్టర్ బెడ్ల ద్వారా నీటిని శుద్ధి చేసి త్రాగునీటిని అందించడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి మాట్లాడుతూ... నంద్యాల ప్రజల దాహార్తిని తీర్చేందుకు అమృత్ పథకం పేజ్-1 ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. నంద్యాల ప్రజలకు ఎన్నడూ నీటి ఎద్దడి లేకుండా ఉండేదుకు శాశ్వత పరిష్కారం చేయడం జరిగిందన్నారు. త్వరలో ఫేజ్-2 ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేశామని తద్వారా గోరుకల్లు రిజర్వాయర్ ద్వారా అమృత్ ఫేజ్-2 ద్వారా నంద్యాల వైఎస్సగర్, నందమూరినగర్, ఎస్ఆర్బీసీ కాలనీలకు నీటి సరఫరా చేయడం జరుగుతుందన్నారు.. ఎంపీ పోచా బ్రహ్మనందరెడ్డి మాట్లాడుతూ... వర్షాలు లేని పరిస్థితుల్లో నీటిని వృధా చేయరాదని, సద్వినియోగం చేసుకోవాలని, నంద్యాల ప్రాంతంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారం వచ్చిన నాటి నుండి శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని, నంద్యాల ప్రజల తరుపున సీఎం జగన్మోహన్రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వైసిపి నాయకులు రామలింగారెడ్డి విజయ శేఖర్ రెడ్డి దేశం సుధాకర్ రెడ్డి వార్డు ఇన్చార్జిలు మున్సిపల్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

## పటాన్ చెరువు లో మారుతున్న రాజకీయాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 21 (న్యూస్ పల్స్)పటాన్‌చెరు రాజకీయాలు ఎప్పుడూ వార్తల్లోనే ఉంటాయి. తాజాగా ఇప్పుడు ఇక్కడ ఉన్న కాంగ్రెస్ పార్టీ విషయం హాట్ టాపిక్‌గా నిలిచిందట. పోయిన ఎన్నికల్లో కూడా ఇక్కడ హస్తం పార్టీ అతి తక్కువ మెజార్టీతోనే ఓటమి పాలయిందట. రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో ఇప్పుడు పటాన్‌చెరు నియోజకవర్గంలోనూ నూతన ఉత్సాహం వచ్చింది. అయితే ఇటీవలే ఒక నేత కొత్తగా కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి చేరడంతో ఇక్కడ లోకల్, సీనియర్ లీడర్లు కొంత టెన్షన్‌కు గురి అవుతున్నారట. ఆ నేత పార్టీలోకి రావడం వల్ల ఏమైనా ఇబ్బందులు తలెత్తుతాయా అనే అనుమానాలు బాగా పెరిగిపోతున్నాయట.పటాన్‌చెరు కాంగ్రెస్‌లోకి నీలం మధు తిరిగి రావడం.. ఇప్పుడు ఆ పార్టీ సీనియర్ నేతలను తెగ టెన్షన్ పెడుతోంది. దీనికి కారణాలు చాలానే ఉన్నాయట. నియోజకవర్గ ఇంచార్జిగా ఉన్న కాట శ్రీనివాస్ గౌడ్‌కి, నీలం మధుకి పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి ఉందట. మొన్న జరిగిన ఎన్నికల్లో కూడా మొదట పటాన్‌చెరు కాంగ్రెస్ అభ్యర్థిగా నీలం మధు పేరును ప్రకటించారు. కానీ కాట శ్రీనివాస్ గౌడ్ వెనక్కి తగ్గకపోవటంతో ఎమ్మెల్యే టికెట్‌ను కాట శ్రీనివాస్‌కి ఇచ్చింది కాంగ్రెస్ అధిష్టానం. అప్పటి నుంచి వీరిద్దరి మధ్య మనస్పర్ధలు పెరిగిపోయాయట. ఎమ్మెల్యే టికెట్ రాకపోవడంతో వెంటనే నీలం మధు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి, బీఎస్పీ పార్టీలో చేరి ఎమ్మెల్యేగా పోటీ చేశాడు. ఈ క్రమంలోనే ఎమ్మెల్యేలుగా నామినేషన్ వేయడానికి వచ్చిన నేపథ్యంలో ఇరు వర్గాల మధ్య పెద్ద గొడవ కూడా జరిగిందట. నీలం మధు బీఎస్పీ పార్టీ నుంచి పోటీ చేసి ఓటమిపాలవ్వగానే.. నీలం మధు బీఎస్పీ పార్టీకి రాజీనామా చేసి మళ్లీ తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఎలా ఉంటుందోననే అనుమానం వ్యక్తం చేస్తున్నారట పటాన్‌చెరు కాంగ్రెస్ నేతలు.ఒక దశలో నీలం మధును పార్టీలోకి తీసుకోవద్దని కాట అనుచరులు బాగా ప్రయత్నాలు చేసారట. నీలం మధు ఏ పార్టీలో ఉన్నా కూడా.. వర్గపోరు తీవ్రంగా ఉంటుంది అని వీళ్ల అభిప్రాయం. నీలం మధు బీఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు కూడా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి వ్యతిరేకంగా పనిచేశారని.. పటాన్‌చెరు బీఆర్ఎస్‌లో నీలం మధు చేరకముందు అసలు ఆ పార్టీలో వర్గపోరు అనేది లేదు, నీలం మధు చేరిన తర్వాత బాగా వర్గ పోరు పెరిగిందని.. ఇప్పుడు అదే వర్గపోరు కాంగ్రెస్ పార్టీలో మొదలు అవుతుందని పటాన్‌చెరు కాంగ్రెస్ నేతలు చాలామంది గుసగుసలాడుతున్నారు.మరోవైపు ఎమ్మెల్యే టికెట్ రాకపోతే కాంగ్రెస్ పార్టీని, సోనియాగాంధీని, దామోదర రాజనర్సింహని ఇష్టం వచ్చినట్లు తిట్టిన నీలం మధును మళ్ళీ కాంగ్రెస్ పార్టీలోకి ఎందుకు తీసుకున్నారో ఎవరికి అర్థం కావడం లేదట. బయట పార్టీలో నుండి తమ పార్టీలోకి ఎవరైనా వస్తే సంతోషంతో ఆహ్వానిస్తారు. ఇక్కడ మాత్రం ఆ పరిస్థితి లేదట. పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఇప్పుడు ఇప్పుడే కొంత మెరుగు పడుతున్న నేపథ్యంలో మళ్ళీ ఈ కొత్త సమస్య అవసరమా అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారట కాంగ్రెస్ శ్రేణులు. మరోవైపు ఎన్ని ఇబ్బందులు వచ్చినా కూడా.. తమ నేత కాట శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీని వీడలేదని, పార్టీ లైన్ దాట లేదని,మా నేతను మమ్మల్ని కానీ డిస్టర్బ్ చేస్తే సహించేది లేదని కాటంఅనుచరులు..సీనియర్ నేతల వద్ద తమ మనసులోని మాటను బయటపెట్టారట. దీనికి సీనియర్లు కూడా స్పందించి మీకు మీ నేతకు మేము ఉన్నాం అని, భరోసా ఇచ్చారట. అయిన మొన్నటి వరకు ఉప్పు, నిప్పులా ఉన్న కాట శ్రీనివాస్ గౌడ్, నీలం మధు పరిస్థితి ఒకే ఒరలో రెండు కత్తులు అన్న చందంగా మారిందని.. ఇప్పుడు వీళ్ళు ఎలా ఉంటారు. ఇద్దరు నేతల వల్ల పార్టీలో వర్గ పోరు ఏమైనా మొదలవుతుందా అనేది పెద్ద ప్రశ్నగా మారింది.

## మానవాళికి దిక్సూచిగా నిలిచిన కమ్యూనిస్ట్



**:మానిఫెస్టో ను ప్రతీ ఒక్కరూ అధ్యయనం చేయాలి**

**:ఏజే రమేష్ సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో,,176 వ రెడ్ బుక్ డే సందర్భంగ బుధవారం కొత్తగూడెం టౌన్ స్టడీ సర్కిల్ కన్వీనర్ భూక్యా రమేష్ అధ్యక్షతన కమ్యూనిస్ట్ ప్రణాళిక సమకాలీన పరిస్థితులపై స్టడీ సర్కిల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కమ్యూనిస్టు ప్రణాళిక దాని ప్రాధాన్యతను వివరించడం జరిగింది. 176 సంవత్సరాల క్రితం మార్క్స్ ఎంగెజ్ కలిసి ఉమ్మడిగా రచించిన కమ్యూనిస్టు మేనిఫెస్టో, కమ్యూనిస్టు ప్రణాళిక అచ్చు అయ్యాక మానవాళికి అందించి కార్మిక, కర్షక వర్గానికి ఒక దిక్సూచిగా నిలిచిన మహోన్నతమైన గ్రంథం కమ్యూనిస్టు మేనిఫెస్టో అని అన్నారు. మానవ పరిణామ క్రమం లో భూమి పుట్టుక నుండి నేటి సమాజంలో జరుగుతున్న అనేక పరిణామాలను ముందుగానే శాస్త్రీయ పద్ధతిలో సోషలిస్టు వ్యవస్థను ఎలా అర్థం చేసుకోవాలో, నేటి సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులను అధ్యయనం ఎలా చేయాలో.. చెప్పిన వాస్తవిక రూపం కమ్యూనిస్టు ప్రణాళిక అని ఆయన తెలిపారు. కమ్యూనిస్టు మేనిఫెస్టోను పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్క పౌరుడు అధ్యయనం చేయాలి అని అన్నారు. ప్రకృతిలో ఏర్పడిన అనేక అనేక మార్పులను గమనించి , తమ లాభాల కోసం బడా కార్పోరేట్లకు అనుకూలంగా మార్చుకొని పబ్బం గడుపుకుంటున్న డబ్బున్న వాళ్లకు వ్యతిరేకంగా ఎలా ముందుకు సాగాలో, అన్యాయాలకు , దోపిడీలకు, అవినీతికి, పేదరికానికి కారణాలు ఏమిటో కమ్యూనిస్టు ప్రణాళికలో వివరించబడిందన్నారు . ప్రతి సమస్యకు పరిష్కారం కావాలంటే కమ్యూనిస్టు మేనిఫెస్టోను అధ్యయనం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మానవతాదృక్పథంతో ప్రజలు అందరూ సమానంగా ఉండాలని సోషలిస్టు స్థాపన కోసం, సమసమాజ నిర్మాణం కోసం అధ్యయనం తప్పనిసరి అని అన్నారు. గత చరిత్రను అధ్యయనం చేస్తేనే భవిష్యత్తుకు బాటలు వేయగలమని అన్నారు. అందరూ విధిగా సమాజంలో వస్తున్న మార్పులను అధ్యయనం చేసి విశ్లేషణ చేసి ప్రజలకు అర్థమయ్యేలా చైతన్యం కలిగించి పోరాటాలకు సన్నద్ధం చేయాల న్నారు . మంచి సమాజం కోసం అందరం కలిసి కృషి చేయాలని అన్నారుఈ కార్యక్రమం లో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ,కొండపల్లి శ్రీధర్,పట్టణ నాయకులు డి . వీరన్న, నందిపాటి రమేష్,ఎలగిండ రఘు,కొత్తపల్లి రమేష్ బాబు, లింగయ్య, గడల నరసింహారావు,నాజర్,నాగ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీలోకి గుమ్మనూరు...



కర్నూలు, ఫిబ్రవరి 21 మంత్రి గుమ్మ నూరు జయరాం వ్యవహారం కర్నూలు జిల్లా వైసీపీని కలవరపెడుతోంది కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రస్తుత కార్మిక శాఖ మంత్రి గుమ్మనురు జయరాం వైస్సార్సీపీ పార్టీ కి దూరం అవుతున్నారని జిల్లా లో గట్టిగా వినిపిస్తోంది. త్వరలో సొంత గూడు తెలుగుదేశం పార్టీలో చేరుతానే వార్తలు కొద్దీ రోజులు నుంచి చక్కర్లు కొడుతునప్పటికి మంత్రి గుమ్మ నూరు జయరాం కానీ.. ఆయన అనుచరులు కానీ ఎక్కడా ఖండించలేదు. దీంతో పార్టీ మార్పు ఖాయంగా కనిపిస్తుందని చెబుతున్నారు. వైసీపీ పార్టీ అధిష్టానం కూడా మంత్రి గుమ్మనూరు జయరాం పై పెద్ద గా ఫోకస్ పెట్ట లేదని చర్చించుకుంటున్నారు. వైసీపీ అధిష్టానం అభ్యర్థుల మార్పులు చేర్పుల బాగంగా ఆలూరు నియోజకవర్గం వైస్సార్సీపీ పార్టీ ఇంచార్జి గా విరుపాక్షిని నియమించారు. మంత్రి గా ఉన్న జయరామ్ కు కర్నూలు పార్లమెంటు అభ్యర్థిగా ప్రకటించారు. అయితే తన ప్రత్యర్థికి టికెట్ ఇవ్వొద్దని చెబుతూనే వచ్చారు.అంతేగాక పార్లమెంటు అభ్యర్థి గా పోటీ చేసేందుకు గుమ్మ నూరు ఆసక్తి చూపలేదు. మళ్ళీ ఆలూరు టికెట్ తనకే ఇవ్వాలని పట్టు పట్టారు. ఈ నేపథ్యంలో వైసీపీ నిర్వహించిన పలు కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వచ్చారు. అయితే పార్టీ అధిష్టానం ఆయన్ను ఒప్పించేందుకు ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం రాలేదు. గుమ్మనూరు మాత్రం ఆలూరు టికెట్ కోసం పట్టు విడలేదు. దీనికి తోడు చివరి క్యాబినెట్ మీటింగ్ కు వెళ్ళి తన మనసులో మాట జగన్ చెప్పి వచ్చినట్లు తెలుస్తోంది. అంతేగాక కర్నూలు పార్లమెంటు అభ్యర్థి గా మరొకరికి అవకాశం ఇస్తున్నట్లు సోషల్ మీడియా కు లీక్ చేసింది. ఇలాంటి గందరగోళ పరిస్తితిలో ముఖ్యమంత్రి జగన్ కర్నూలు కు వచ్చారు. మంత్రి గుమ్మ నూరు జయరాం జగన్ ను కలిశారు. అంతలోనే ఆలూరు నియోజకవర్గం లో ఓ గ్రామానికి రోడ్డు అభివృద్ధి పనులను మంత్రి గుమ్మ నూరు శ్రీకారం చుట్టారు. అంతకు ముందే అదే రహదారినీ ప్రస్తుత ఇంఛార్జి విరుపాక్షీ శ్రీకారం చుట్టారు.. అయితే మంత్రి గుమ్మ నూరు జయరాం ఇంఛార్జి ను నుద్దేశించి పరోక్షంగా కీలక వ్యాఖ్యలు చేయడం పెద్ద దుమారం రేపాయి. మళ్ళీ టికెట్ తనకే వస్తుందనెలా వ్యాఖ్యలు చేశారు. దీంతో ఆయన పార్టీ మారడం లేదనే సంకేతాలు ఇచ్చారు. పార్టీలో గుమ్మ నూరు జయరాం ఆక్టివ్ కావడంతో ఆయన పార్టీ మారడం లేదని టాక్ నడిచింది. అయితే సడెన్ గా అనంతపురం జిల్లా రాప్తాడు లో వైసీపీ నిర్వహించిన సిద్ధం బహిరంగ సభకు మంత్రి గుమ్మనూరు జయరాం హాజరు కాకపోవడం తో మళ్లీ ఆయన పార్టీకి దూరమవుతున్నారని గట్టిగానే చర్చ నడుస్తోంది. సత్యసాయి జిల్లాకు ఇన్చార్జిగా ఉన్న గుమ్ము నూరు జయరాం సిద్ధం బహిరంగ సభకు వెళ్లకపోవడంతో ఆయన అసంతృప్తి మళ్ళీ బయటపడింది.. గతంలో కూడా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనంతపురం జిల్లా పుట్టపర్తి కి వచ్చినప్పుడు జయరామ్ హాజరుకాలేదు.రాప్తాడులో సీఎం పాల్గొన్న సిద్ధం సభకు గుమ్మనూరు జయరాం హాజరు కాకపోవడంతో ఆయన పార్టీ మారుతున్నరని నియోజ వర్గంలో స్పష్టం అయింది. టిడిపి లో వెళ్తున్నారని ప్రచారం జోరుగా సాగుతుంది. జయరాం కు అనంతపూర్ జిల్లా గుంతకల్లు నియోజకవర్గం నుంచి టిడిపి టికెట్ దాదాపు ఖరారు అయినట్టే అంటూ నియోజకవర్గం మొత్తం చర్చ నడుస్తోంది. అంతేగాక గుమ్మనూరు జయరాం రహస్యంగా ఆలూరు నియోజకవర్గంలోని ముఖ్య నేతలను పిలిపించుకొని సమావేశమయినట్లు సమాచారం. ఈ సమావేశంలో ఆయన భవిష్యత్తు కార్య చరణ పై చర్చించి ఒక నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. ఈనెల 23న పార్టీకి తన పదవికి రాజీనామా చేసి టిడిపి కండువా కప్పు కుంటున్నారని పొలిటికల్ సర్కిల్ లో చర్చ నడుస్తుంది... గుమ్మనురు జయరామ్ ఎంపీ గా పోటీ చేయడు.. ఎమ్మెల్యే గానే పోటీ చేస్తాడు అని చెప్పడం జరిగింది. అది వైసీపీ పార్టీ నుంచి బరిలో ఉంటారా లేక టీడీపీ నుంచి బరిలో ఉంటారా అన్నది మరో నాలుగు, ఐదురోజుల్లో తేలిపోనుంది.

# ఢిల్లీకి పవన్....



విజయవాడ, ఫిబ్రవరి 21 ఎన్నికలు సమీపిస్తున్న వేళ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. పొత్తులు, సీట్ల పంపకంపై ఓ వైపు చంద్రబాబుతో చర్చలు జరుపుతూనే.. మరోవైపు జనసేన తరపున నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లపై నిర్ణయం తీసుకుంటున్నారు. నిన్న విశాఖ జిల్లాలో 4 నియోజకవర్గాలకు అనధికారికంగా ఇన్‌ఛార్జ్‌లను ప్రకటించారు. భీమిలి జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా వంశీకృష్ణ శ్రీనివాస్, గాజువాకకు సుందరపు సతీష్, పెందుర్తిలో పంచకర్ల రమేష్, యలమంచిలిలో సుందరపు విజయ్ కుమార్‌లను నియమించారు. అధికారికంగా అభ్యర్థులని కాకుండా 4 స్థానాల్లో ఇన్‌ఛార్జ్‌లను ప్రకటించారు.గత ఎన్నికల్లో ఈ నాలుగు స్థానాలను వైసీపీ కైవసం చేసుకుంది. అంతకుముందు ఈ నియోజకవర్గాల్లో ప్రజారాజ్యం గణనీయమైన ప్రభావం చూపింది. ఆ కారణంగానే ఇప్పుడు భీమిలి, గాజువాక, పెందుర్తి, యలమంచిలిలో పోటీ చేస్తే గెలువు ఖాయమని లెక్కలేసుకుంటున్నట్టు వార్తలు వస్తున్నాయి. గతంలోనూ చంద్రబాబు రెండు సీట్లకు అభ్యర్థులను ప్రకటించారనే కారణంతో తాను కూడా రెండు సీట్లను ప్రకటిస్తున్నానని పవన్ కళ్యాణ్ అన్నారు. రాజోలు, రాజానగరంలో పోటీ చేయబోతున్నట్టు ప్రకటించారు.అయితే పొత్తులు ఖరారు కాకపోవడంతో ఇన్‌ఛార్జ్‌ల ప్రకటనను పవన్ కళ్యాణ్ వాయిదా వేసుకున్నట్టు సమాచారం. నిన్న విశాఖలో పర్యటించిన పవన్ కళ్యాణ్.. నేడు రాజమండ్రిలో పర్యటించనున్నారు. తూర్పు గోదావరి జిల్లా జనసేన అభ్యర్థులపై ఆయన నేతలతో చర్చించనున్నారు. ఈనెల 22న ఢిల్లీ వెళ్లనున్న పవన్‌కల్యాణ్.. బీజేపీ పొత్తులతో వారితో చర్చించనున్నారు. పవన్ కళ్యాణ్ ఢిల్లీ పర్యటన తరువాత పొత్తులతో పాటు ఏయే సీట్లలో జనసేన పోటీ చేస్తుందనే అంశంలో క్లారిటీ రావొచ్చని జనసేన నేతలు భావిస్తున్నారు.

# అంతు పట్టని జగన్ వ్యూహం...

విజయవాడ, ఫిబ్రవరి 21 ,రానున్న సార్వత్రిక ఎన్నికలకు సిద్ధమవుతున్న వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి.. అభ్యర్థుల ఎంపికలో చేస్తున్న ప్రయోగాలు అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి. జగన్ తీసుకుంటున్న నిర్ణయాలు రాజకీయ వర్గాల్లోనూ ఆసక్తికరమైన చర్చకు దారి తీస్తున్నాయి. రాజకీయంగా అంగ, అర్ధబలం ఉన్న ఎంతో మంది నేతలను కాదని.. యువకులకు, సాధారణ వ్యక్తులకు పార్టీ టికెట్లు కేటాయిస్తున్న తీరు ఇప్పుడు సొంత పార్టీ నేతలనే కాదు.. ప్రతిపక్షాలను కూడా ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి. ఇప్పటి వరకు ఏడు విడతల్లో ప్రకటించిన జాబితాల్లో సుమారు 30 మందికిపైగా యువ నేతలకు ఇన్‌చార్జులుగా జగన్ అవకాశాలు కల్పించారు. రాజకీయ అనుభవం, ఆర్థిక బలం వంటి అంశాలతో సంబంధం లేకుండా సర్వేలు ఆధారంగా, సామాజిక సమీకరణలను పరిగణలోకి తీసుకుని మాత్రమే టికెట్లు కేటాయిస్తున్నారు. అంచానాలకు అంతుచిక్కకుండా సీఎం జగన్ సీట్లను కేటాయిస్తున్న తీరు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తిని కలిగస్తోంది. రాష్ట్రంలో మరో రెండు నెలల్లో ఎన్నికలు ఉన్న తరుణంలో జగన్ వేస్తున్న వ్యూహాత్మక అడుగులు రాజకీయంగా ఆసక్తిని కలిగిస్తున్నాయి. ఇప్పటి వరకు ఏడు జాబితాల్లో 69 అసెంబ్లీ స్థానాలకు, 18 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. వీరిలో 30 మంది అభ్యర్థులు కొత్తవారే ఉండడం గమనార్హం. కొత్త అభ్యర్థులను ప్రకటించిన అనేక స్థానాల్లో రాజకీయంగా ఉద్ధండులైన సీనియర్ నేతలను కాదని కొత్త వారిని బరిలోకి దించుతుండడం ఆసక్తిని రేపుతోంది. ముఖ్యంగా నెల్లూరు, 



ప్రకాశం జిల్లాల్లో జగన్ తీసుకున్న నిర్ణయాలు విశ్లేషకులను సైతం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నాయి. ఆర్థిక, అంగబలం ఉన్న పెద్దారెడ్డుగా చెప్పే వారిని కాదని.. కొత్త వారికి అక్కడ అవకాశాలను కల్పిస్తున్నారు. ఈ సమీకరణాలు ఇప్పుడు రాజకీయంగా ఆసక్తిని రేపుతున్నాయి. నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా బరిలో దించాలని భావించిన సీనియర్ నేత వేమిరెడ్డి సూచనలను పట్టించుకోకపోవడంతో ఆయన టీడీపీలో చేరిపోయారు. ఈ స్థానానికి అరబిందో సంస్థలు డైరక్టర్‌గా వ్యవహరిస్తున్న శరత్ చంద్రారెడ్డిని బరిలో దించేందుకు సిద్ధపడుతున్నారు. ఆర్థికంగా బలమైన వ్యక్తి అయినప్పటికీ రాజకీయంగా అనుభవం ఈయనకు లేదు. అలాగే, ప్రకాశం జిల్లాలో ఒంగోలు ఎంపీగా ఉన్న మాగుంట శ్రీనివాసులురెడ్డి, నరసారావుపేట ఎంపీగా ఉన్న లావు శ్రీకృష్ణదేవరాయలకు వైసీపీ అధిష్టానం టికెట్లు నిరాకరించింది. శ్రీకృష్ణదేవరాయలను గుంటూరు స్థానానికి బదిలీ చేయాలని భావించడంతో అందుకు నిరాకరించిన ఆయన టీడీపీలో చేరిపోయారు.రానున్న సార్వత్రిక ఎన్నికలు నేపథ్యంలో జగన్ అనుసరిస్తున్న వ్యూహాలు ప్రతిపక్షాలకే కాదు.. సొంత పార్టీ నేతలకు అంతుచిక్కడం లేదు. విజయమే లక్ష్యంగా అడుగులు వేస్తున్న జగన్.. సర్వే ఫలితాలను ప్రామాణికంగా తీసుకుని అభ్యర్థులను ఖరారు చేస్తున్నారు. ఎటువంటి మొహమాటలకు తావివ్వకుండా ముందుకు వెళుతున్నారు. బంధువులు, అనుభవం వంటి అంశాలను ఏమాత్రం పరిగణలోకి తీసుకోవడం లేదు. జగన్ విజయమే లక్ష్యంగా వేస్తున్న అడుగులు ఆసక్తిని రేపుతున్నాయి. తాజాగా జగన్ అనుసరిస్తున్న విధానాలు, అభ్యర్థుల మార్పులు రాజకీయంగా సంచలనం సృష్టిస్తున్నాయి. సత్ఫలితాలను ఇస్తే మాత్రం భవిష్యత్‌లో దేశంలోని అనేక పార్టీలు ఈ విధానాలను అనసరించే అవకాశముందని చెబుతున్నారు. జగన్ టికెట్లు ఇవ్వని ఎంతో మంది నేతలకు టీడీపీ, జనసేనలో టికెట్లు లభిస్తున్నాయి. జగన్ చేసిన ఈ మార్పులు సత్ఫలితాలను ఇస్తాయా..? వ్యతిరేక ఫలితాలకు దారి తీస్తాయా..? అన్నది ఎన్నికలు ఫలితాలు తరువాత తేలనుంది. పలితాలతో సంబంధం లేకుండా ధైర్యంగా జగన్ తీసుకుంటున్న నిర్ణయాలు మాత్రం ప్రస్తుత రాజకీయాల్లో సెన్సేషన్ అనే చెప్పాలి.

# గజపతి నగరం... ఎవరికి వరం

విజయనగరం, ఫిబ్రవరి 21 విజయనగర జిల్లాలోని మరో కీలక నియోజకవర్గం గజపతినగరం. ఈ జిల్లాలో రాజకీయంగా ప్రాధాన్యత కలిగిన నియోజకవర్గంగా దీనికి గుర్తింపు ఉంది. అటువంటి నియోజకవర్గంలో ఇప్పటి వరకు 15 సార్లు ఎన్నికలు జరగ్గా, ఐదుసార్లు కాంగ్రెస్ పార్టీ, ఐదుసార్లు తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. గడిచిన నాలుగు ఎన్నికల్లో రెండుసార్లు తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు గెలవగా, ఒకసారి కాంగ్రెస్, మరోసారి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. రానున్న సార్వత్రిక ఎన్నికలను కూడా ప్రధాన పార్టీలైన తెలుగుదేశం, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయం కోసం పోరాడుతున్నాయి. గజపతినగరంలో తొలిసారిగా 1955లో ఎన్నికలు జరిగాయి. అప్పట్లో రెండు స్థానాలకు ఇక్కడ ఎన్నికలు నిర్వహించారు. ఈ రెండు స్థానాల్లోనూ పీఎస్పీ నుంచి పోటీ చేసిన జి సూర్యనారాయణ గెలవగా, ద్విసభకు పోటీ చేసిన కుసుమా గజపతిరాజు విజయం సాధించారు. జి సూర్యనారాయణ తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన జి అయ్యప్పస్వామిపై 30,584 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ద్విసభకు పోటీ చేసిన కుసుమా గజపతిరాజు తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన పి వెంకటరావుపై 36,366 ఓట్ల తేడాతో విజయాన్ని దక్కించుకున్నారు. 1959లో జరిగిన రెండో ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన ఏటీఎస్ నాయుడు విజయం సాధించారు. కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన తన సమీప ప్రత్యర్థి సీఎస్ఏ నాయుడిపై 25,054 ఓట్ల తేడాతో విజయాన్ని దక్కించుకున్నారు. 1962లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన టీఎస్ నాయుడు తన సమీప ప్రత్యర్థి స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగిన ఎస్‌జే నాయుడిపై విజయం సాధించారు.1967లో జరిగిన ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన పి సాంబశివరాజు ఇక్కడ విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన టీఎస్ నాయుడిపై 15,155 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 1972లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన పి సాంబశివరాజు మరోసారి విజయం దక్కించుకున్నారు. ఏకగ్రీవంగా ఈయన ఎన్నికయ్యారు. 1978లో జరిగిన ఎన్నికల్లో జనతా పార్టీ నుంచి పోటీ చేసిన వీఎన్ఏ నాయుడు తన సమీప ప్రత్యర్థి ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన బి గంగరాజుపై 3146 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 1983లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ చేసిన జేఎస్ రాజు ఇక్కడ విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన టీఎస్ఏ నాయుడిపై 186 ఓట్ల తేడాతో విజయం సాధించారు.1985లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన వీఎన్ఏ నాయుడి ఇక్కడ విజయాన్ని దక్కించుకున్నారు. తన సమీప ప్రత్యర్థి టీడీపీ నుంచి జేఎస్‌రాజుపై 1859 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 1989లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ నుంచి పడాల అరుణ విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన టీఎస్ఏ నాయుడిపై 7586 ఓట్ల తేడాతో విజయాన్ని నమోదు చేశారు. 1994లో జరిగిన ఎన్నికల్లో పడాల అరుణ మరోసారి విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన టి సన్యాసినాయుడిపై 6819 ఓట్ల తేడాతో విజయాన్ని దక్కించుకున్నారు.1999లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన టీఎస్ఏ నాయుడు తన సమీప ప్రత్యర్థి టీడీపీ నుంచి పోటీ చేసిన జి రామచంద్రరరావుపై 4947 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 2004లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ చేసిన పడాల అరుణ తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన వీఎన్ఏ నాయుడిపై 10,362 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన బొత్స అప్పలనర్సయ్య తన సమీప ప్రత్యర్థి టీడీపీ నుంచి పోటీ చేసిన పడాల అరుణపై 27,674 ఓట్ల తేడాతో విజయం సాధించారు.2014 ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ చేసిన కె అప్పలనాయుడు తన సమీప ప్రత్యర్థిక వైసీపీ నుంచి పోటీ చేసిన కె శ్రీనివాసరావుపై 19,423 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో వైసీపీ నుంచి పోటీ చేసిన బొత్స అప్పలనర్సయ్య మరోసారి విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి టీడీపీ నుంచి పోటీ చేసిన కేఏ నాయుడిపై 27,001 ఓట్ల తేడాతో విజయాన్ని దక్కించుకున్నారు. ఈ నియోజకవర్గంలో 2,04,181 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుష ఓటర్లు 1,02,524 మంది ఉండగా, మహిళా ఓటర్లు 1,01,648 మంది ఉన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలు ప్రధాన పార్టీలు అయిన వైసీపీ, టీడీపీ మధ్య పోటీ ఉండనుంది. వైసీపీ నుంచి బొత్స అప్పలనర్సయ్య మరోసారి బరిలో దిగేందుకు సిద్ధమవుతున్నారు. టీడీపీ నుంచి కేఏ నాయుడితోపాటు మరికొంత మంది పేర్లను అధిష్టానం పరిశీలిస్తోంది. రానున్న సార్వత్రిక ఎన్నికలు ఈ నియోజకవర్గంలో హోరాహోరీగా సాగే అవకాశముందని నిపుణులు విశ్లేషిస్తున్నారు

# ఎటూ తేలని పొత్తులు

విజయవాడ, ఫిబ్రవరి 21 రాజకీయాల్లో శాశ్వత శత్రువులు ఉండరు.. శాశ్వత మిత్రులు ఉండరన్న మాట ఎంత నిజమో. అదే రాజకీయ నాయకులకు శాశ్వత పార్టీలు ఉండవు అన్నద కూడా అంతే నిజంగా ప్రస్తుతం కనిపిస్తోంది. ఒకప్పుడు నేతలు విలువలు, సిద్ధాంతాలతో కూడిన రాజకీయాలు చేసేవారు. ఏ పార్టీలో రాజకీయ అరంగేట్రం చేశారో.. తుది వరకు అదే పార్టీలో ఉండేవారు. ఇప్పటికీ అటువంటి నేతలు కొందరు ఉన్నారు. అత్యధిక నేతలు మాత్రం అవకాశాలు, అవసరాలు ప్రామాణికంగానే రాజకీయాలు చేస్తున్నారు. ఏ పార్టీ అవకాశం ఇస్తే అక్కడ వాలిపోతున్నారు. ప్రస్తుతం ఈ తరహా రాజకీయాలు నడుస్తున్నాయి. మరో రెండు నెలల్లో ఏపీలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాన పార్టీలు ఎన్నికలకు సిద్ధం అవుతున్నాయి. పార్టీల అభ్యర్థులను ప్రకటిస్తున్నారు. అప్పటి వరకు ఉన్న పార్టీలో టికెట్లు రాలేదోనో, నచ్చిన స్థానాన్ని కేటాయించలేదో అన్న కారణంతో చాలా మంది నేతలు పార్టీలు మారుతున్నారు. ఇప్పటి వరకు వైసీపీలో ఈ వ్యవహారం ఎక్కువగా కనిపిస్తోంది. టికెట్లు రాకపోవడంతో చాలా మంది నేతలు పార్టీ వీడుతూ వచ్చారు. ఈ జాబితాలో వైసీపీకి చెందిన సిటింగ్ ఎమ్మెల్యేలు, ఎంపీలు చాలా మందే ఉన్నారు. ఇప్పటి వరకు ఈ వ్యవహారం వైసీపీని టెన్షన్ పెడుతూ వచ్చింది. ఇప్పుడు సీట్ల ప్రకటనకు సిద్ధం అవుతున్న టీడీపీని కూడా జంపింగ్ జపాంగ్‌లు ఆందోళనకు గురి చేస్తున్నారు.టీడీపీలో ఏళ్ల నుంచి ఉన్న ఎంతో మంది నేతలు ఇప్పుడు వైసీపీలో చేరేందుకు సిద్ధపడుతున్నారు. తాజాగా పలువురు నేతలు చేరగా, మరింత మంది సిద్ధంగా ఉన్నట్టు చెబుతున్నారు. ఏలూరు జిల్లా నూజివీడుకు చెందిన టీడీపీ, మాజీ ఎమ్మెల్యే ముద్రబోయిన వెంకటేశ్వరరావు సోమవారం తాడేపల్లి వెళ్లి సీఎం జగన్‌ను కలిశారు. ఈ పరిణామం టీడీపీకి షాక్ అనే చెప్పాలి. టీడీపీ నూజివీడు ఇన్‌చార్జ్‌గా పెనమలూరు వైసీపీ ఎమ్మెల్యే పార్థసారథికి ఖరారు చేశారన్న ప్రచారం ఉంది. నూజివీడులో ఆయన ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో గత కొన్నాళ్లుగా టీడీపీ ఇన్‌చార్జ్‌గా ఉన్న వెంకటేశ్వరరావు కొద్దిరోజులు కిందట నిర్వహించిన సమావేశంలో బోరున విలపించారు. చంద్రబాబు టికెట్ కేటాయిస్తారన్న ఆశ లేకపోవడంతో ఆయన వైసీపీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నట్టు చెబుతున్నారు. ఈ క్రమంలోనే వైసీపీ అధినేతను ఆయన కలిసినట్టు చెబుతున్నారు. ఈయనతోపాటు అనేక జిల్లాల్లో టికెట్లు రాని నేతలంతా ఇప్పుడు వైసీపీలో చేరేందుకు సిద్ధపడుతున్నట్టు చెబుతున్నారు. తాజాగా రాయచోటిలో రమేష్ రెడ్డి తన అనుచరులతో సమావేశాన్ని నిర్వహించారు. ఆయనకు టికెట్ ఇవ్వరన్న ప్రచారం నేపథ్యంలో అనుచరులతో భారీ ఎత్తున సమావేశాన్ని నిర్వహించిన ఆయన.. చంద్రబాబు ఫొటో, టీడీపీ జెండాలు లేకుండానే సమావేశాన్ని నిర్వహించారు. ఈయన ఎటువైపు అడుగులు వేస్తారన్న ఆసక్తి నెలకొంది. జనసేన, టీడీపీ, బీజేపీ పొత్తు తేలితే సీట్లపై స్పష్టత వస్తుంది. మూడు పార్టీల మధ్య సీట్ల పంపకాలు కొలిక్కి వస్తే.. ఆయా నియోజకవర్గాల్లోని ఆశావహ నేతలు అసంతృప్తిని వ్యక్తం చేసే అవకాశం ఉంది. వారంతా వైసీపీలో చేరే అవకాశాలు ఉన్నాయి. రానున్న రోజుల్లో ఈ వ్యవహారం రాజకీయంగా పెనుమార్పులకు కారణం కావచ్చని చెబుతున్నారు. ప్రస్తుతం సీట్ల పంపకాలతో వైసీపీ ఎదుర్కొంటున్న ఇబ్బందులతో పోలిస్తే కూటమి పార్టీకి ఇబ్బందులు ఎక్కువగా ఉండే అవకాశముంది. ఆయా నియోజకవర్గాల్లో ఒక్కో పార్టీ నుంచి ఇద్దరు, ముగ్గురు నేతలు పోటీ పడుతున్నారు.

# మీరు సిద్ధం అంటే...మేం యుద్ధమే

మెదటిపేజీ తరువాయి...

డెవలప్ మెంట్ జరుగుతుందన్నారు. సమాజాన్ని కలిపే వారినే జనం గుర్తు పెట్టుకుంటారు. ప్రాణత్యాగం చేయడం వల్లే పొట్టి శ్రీరాములును గుర్తు పెట్టుకుంటాం. వైకాపా ఎమ్మెల్సీ అతడి కారు డ్రైవర్‌ను చంపి డోర్ డెలివరీ చేశాడు. అనంతబాబు జైలు నుంచి బయటకు వచ్చినప్పుడు బాస్ ఈజ్ బ్యాక్ అన్నారు. సమాజానికి మనం ఏది ఇస్తే అదే మనకు తిరిగివస్తుంది. చర్యకు ప్రతిచర్య తప్పకుండా ఉంటుంది. దళిత కులాల నుంచి దామోదరం సంజీవయ్య వంటి వారు రావాలి. మంచి ప్రవర్తన వల్లే బాలయోగిని అందరూ గౌరవిస్తారు. నేను ఎవరినైనా నమ్మితే చిత్తశుద్ధితో పనిచేస్తా. అందరితో కలిసి ఉమ్మడి లక్ష్యం సాధించాలని కోరుకుంటా. డబ్బులతో ఓట్లు కొనని రాజకీయం ఉన్నప్పుడే.. నిజమైన అభివృద్ధి ఉంటుంది. అప్పులు తెచ్చి బటన్లు నొక్కడం ఎందుకు? అభివృద్ధి పనులు చేసేందుకు బటన్లు నొక్కాలి. ఏ ప్రభుత్వం వచ్చినా పథకాలు కొనసాగించాల్సిందేనని జగన్ అన్నారు. సంక్షేమ పథకాలు భవిష్యత్తులోనూ కొనసాగుతాయి. గత ఎన్నికల్లో ఓడిపోయాక మరింత బలపడ్డాం. మీరు సిద్ధం అంటే.. మేం యుద్ధం అంటాం. నన్ను ఎక్కడైనా ఆపాలని చూస్తే మాటల్లో కాదు.. చేతల్లో చూపిస్తా. తీవ్ర అప్పుల్లో కూరుకుపోయిన ఏపీని రక్షించాలి.మనకు ధైర్యం ఉంది.. పోరాటం చేస్తాం. కానీ, ఓట్లు వేయించుకోవడం తెలియలేదు. అందుకే ఈసారి ఓట్లు చీలకూడదని పిలుపునిచ్చా. రాష్ట్రానికి మంచి జరగాలనే పొత్తుల కోసం ప్రయత్నించా. తెదేపా, భాజపా, జనసేన కలిస్తే మనల్ని ఏ శక్తి ఆపలేదు‘ అని పవన్ అన్నారు. రాష్ట్రాన్ని కాపాడుకునేందుకే జనసేన ఇతర పార్టీలతో పొత్తు కుదుర్చుకుందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. టీడీపీ – జనసేనతోపాటు బీజేపీతో పొత్తు కుదుర్చుకునేందుకు తాను ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నానని పవన్ వ్యాఖ్యానించారు.’ఎన్నికల్లో ప్రతిపక్ష ఓటు చీలితే సీఎం జగన్ లాభపడతారు. ఇది జరగకుండా ఉండేందుకే పొత్తుకు నిర్ణయించాం. అయితే అది అంత సులభంగా జరగలేదు. పొత్తు కోసం వెళ్లిన నేను జాతీయ నాయకత్వంతో ఎన్ని తిట్లు తిన్నానో నాకు తెలుసు. వాళ్లను ఒప్పించడానికి చాలా కష్టపడ్డాను.

## కర్నూలు జిల్లా నూతన ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులుగా దేవకి జనార్ధన్ ఏకగ్రీవ ఎన్నిక..



విభారె న్యూస్ ఫిబ్రవరి 21 ఎమ్మిగనూరు..మంగళవారం రోజు మాజీ రాజ్యసభ సభ్యుడు, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ చైర్మన్ టి.జి.వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు, ఆంధ్రప్రదేశ్ ప్రథమ అధ్యక్షులు జయంతి వెంకటేశ్వర్లు,ఆంధ్రప్రదేశ్ ఉప అధ్యక్షులు విట్టా రమేష్, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, మిర్యాల బద్రీనాథ్ వీరి ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా నూతన ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులుగా దేవకి జనార్ధన్ని ( రాజేశ్వరి బుక్ స్టాల్ అధినేత)ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ అవకాశం ఎమ్మిగనూరుకు ఇచ్చినందుకు శుభదాయకం.వీరికి ఆర్యవైశ్య సంఘం తరపున ప్రత్యేక అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ... అతి త్వరలో ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం జరుగునని సంఘం వారు తెలియజేశారు....


## 2.5 కోట్ల రూపాయలతో అదనపు తరగతి గదుల ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యేఓ ఎర్రకోట చెన్నకేశవరెడ్డి.



విభారె న్యూస్ ఫిబ్రవరి 21 ఎమ్మిగనూరు.21-02-2022 తేదీన ఎమ్మిగనూరు మండల పరిధిలోని ఎర్రకోట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మన బడి నాడు- నేడు కింద ఫేజ్-2 కింద రూ. 2.05 కోట్ల రూపాయలతో అదనపు తరగతి గదుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి, నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి,ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి మాట్లాడుతూ జగనన్న పాలనలో విద్యకు పెద్దపీట వేశారని. కావున ప్రతి విద్యార్థిని విద్యార్థి చదువు కోవడానికి ప్రభుత్వ పాఠశాలలను నాడు- నేడు ద్వారా కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా రూపొందించి. అక్కడి కంటే ఉన్నతమైన నాణ్యతతో కూడిన విద్యను అందించడం జరుగుతుంది అన్నారు. ప్రతి సంక్షేమ పథకం ప్రజలకు పారదర్శకంగా ఎక్కడా అక్రమాలకు పాల్పడకుండా నేరుగా అకౌంట్లోకి జమచేసున్న ఘనత మన ముఖ్యమంత్రి జగన్ కె దక్కుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఇఓ వెంకటరమణారెడ్డి, ఎంఈఓ 1 ఆంజనేయులు, ఎంఈఓ 2 మధుసూదన్ రావు,ఎంపీపీ కేసన్న, సర్పంచ్ పెద్ద మారెప్ప, హెచ్ఎం గౌసియా బేగం, స్కూల్ ఇంచార్జ్ శ్రీనాథ్ రెడ్డి నాయకులు,విద్యార్థులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 24 వ తేదీ శనివారం మాఘ పౌర్ణమి సందర్భంగా సూర్య దేవాలయంలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం..

విభారెన్యూస్ఫిబ్రవరి21కర్నూలు(జిల్లాప్రతినిధి).. 24-2-2024,శనివారంమాఘపౌర్ణమిసందర్భంగా శ్రీ సూర్య నారాయణ స్వామివారి దేవాలయం లో శ్రీ రమా సహిత శ్రీ సత్య నారాయణ స్వామి వారి వ్రతం జరుగుతుంది..శ్రీ మన్నారాయణుడు స్కాంద పురాణం లో చెప్పినట్లు శ్రీ సత్య నారాయణ స్వామి వారి వ్రతం మాఘ మాసం లో చేసుకోవటం అత్యంత పుణ్య ప్రదం..కావున భక్తులు ఈసదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని శ్రీ స్వామి వారి కృపకు పాత్రులు కాగలరు..గమనిక - వ్రతం ప్రధానంగా చేయదలచినవారుదయంచేసి ఉదయం9:30గంటలకు దేవాలయం లో సిద్ధం గాఉండ గలరు..వ్రతం ప్రధానంగా -750/-వ్రత సంకల్పం-116/-సంప్రదించండి: -శ్రీధర్శర్మ -799520 2082దేవాలయంఫోన్పేగూగుల్ పే నెంబరు:8896123777.



# జర్నలిస్టులపై దాడులను ఖండిస్తున్నాం



పాత్రికేయులను సన్మానిస్తున్న న్యాయవాదులు

ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 21 విభారె న్యూస్ :- సమాజంలో ఫోర్త్ పిల్లర్ గా పిలవబడే మీడియా రంగంపై దాడిచేయడం హేయమైన చర్య అని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఉమ్మడి కర్నూలు జిల్లా ఉపాధ్యక్షుడు అడ్వకేట్ రమణయ్య అన్నారు.ఆళ్లగడ్డలోనిఅడ్వకేట్ శివప్రసాద్ రావు కార్యాలయం లో జరిగిన పాత్రికేయ సమావేశంలో రాప్తాడు లో జరిగిన సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి విలేకరి కృష్ణ పై దాడి చేసిన సంఘటన మరవకముందే, నిన్న కర్నూలు ఈనాడు ఆఫీస్ పై దాడి చేయడం అనేది హేయమైన చర్య అని అన్నారు. ప్రాణాలకు తెగించి సమాచారం సేకరించి ప్రపంచ నలుమూలల వార్తలు అందించే విలెకరులపై దాడి చేయడం అంటే అది ప్రజాస్వామ్యంపై దాడి చెయ్యడమే అని అన్నారు. అందుకే వారిపై జరిగిన దాడిని ఖండిస్తూ సీనియర్ జర్నలిస్టులు అయిన సుబ్బారావు, మోహన్ రెడ్డి, నాగరాజు, రఫీ లను శాలువాకప్పి సన్మానం చేశారు .ఏదైనాఉంటే న్యాయ బద్దంగా, చట్టపరంగా ముందుకు వెళ్ళాలి కానీ ఇలా దాడి చెయ్యడం అనేది వాళ్ళలోని భయాన్ని తెలియజేస్తా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రమణయ్య, శివప్రసాద్ రావు, సుబ్బయ్య, శ్రీను,సుదర్శన్, అజయ్ లు పాల్గొన్నారు.

# సంక్షేమ సారథులు వలంటీర్లు

### శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఎమ్మెల్యే





విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 21-ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా పనిచేస్తున్న వలంటీర్లు సంక్షేమసారథులని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక మున్సిపల్ టౌన్ హాల్ యందు బుధవారం వలంటీర్లకు వందనం కార్యక్రమంనిర్వహించారు. పట్టణంలో 43 సచివాలయ పరిధిలోసేవా వజ్రకు ఎంపికైన ఇద్దరి వలంటీర్లకు . సేవా రత్నకు ఎంపికైన 11 మంది వలంటీర్లు ను . సేవా మిత్రకు ఎంపికైన 972 మంది వలంటీర్లు ను. ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన వలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రజలకు అందుతున్న సేవలు వెలకట్టలేనివన్నారు. 2024లో వైఎస్సార్సీపీ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావాలంటే వలంటీర్లు మరింత సమర్థవంతంగాపనిచేసి ప్రజల్లో జగన్ ప్రభుత్వంపై విశ్వాసం పెంచాలన్నారు.కార్యక్ర మంలో మున్సిపల్ కమిషనర్నిరంజన్ రెడ్డి. అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ అంకిరెడ్డి , రాష్ట్ర మార్క్ఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి, ఏవీ ఎస్సీడీసీఎల్ డైరెక్టర్ డా.శశికళారెడ్డి, దృశ్యకళలడైరెక్టర్ సునీత అమృ తరాజ్, బెస్తసంఘం డైరెక్టర్ చంద్రశేఖర్,మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగిశెట్టిశ్రీధర్, పాంషావలి, ఆప్కో డైరెక్టర్సుబ్బ రాయుడు, శిల్పా మహిళాసహకార్ చైర్పర్సన్ నాగిని రవిసింగారెడ్డి,ఏపీ. ఎమ్మెస్ .ఎం .ఈ. డైరెక్టర్ కాజీఅబుల్ కలం, జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షులు టివి రమణ,వైసిపి నాయకులు దేశం సుధాకర్ రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్స్ వార్డు ఇన్చార్జీలువార్డు వాలంటీర్లు సచివాలయ సిబ్బందిపాల్గొన్నారు

# కొత్తపల్లె లో బిజెపి ప్రజాపోరు యాత్ర



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 21- . బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురంధేశ్వరి ఆదేశాల మేరకు నంద్యాల నియోజకవర్గం లోని కొత్తపల్లె లో బుధవారం ప్రజా పోరు యాత్ర కొన సాగిందని నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు పేర్కొన్నారు.విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ . కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ యాత్ర ఉద్దేశం అని అన్నారు . కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల పేర్లను ప్రజలకు తెలియకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతో రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలు ఇస్తుందని ఆయన విమర్శించారు. రాజధాని లేని రాష్ట్రంగా చరిత్రలో నిలిచిపోయిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజలకు తెలియజేసామని ఆయన అన్నారు . రాష్ట్రంలో దుర్మార్గమైన పాలన నడుస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ పాలన అవసరమైనదని అన్నారు. ప్రజా పోరు యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రజలకు ఎవేవి పదకాలు అవసరమైనవి గుర్తించి వాటిని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించామని బిజెపి నాయకురాలు స్వాతి అన్నారు. ఈ కార్యక్రమంలో కశెట్టి కృష్ణమూర్తి. తూము శివారెడ్డి. లింగన్న. స్వాతి. రామకృష్ణారెడ్డి. బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు .

# మల్కాజిగిరి ఎంపీ అవకాశం నాకివ్వండి: ఈటల రాజేందర్

యాదాద్రి భువనగిరి జిల్లా: తమకు ఏ పార్టీతో పొత్తు పెట్టుకునే అవసరం లేదని బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. తమ సొంత కాళ్లపై నిలబడి పోటీ చేసి గెలుస్తామనే ధీమా వ్యక్తం చేశారు.బీజేపీ అధిష్టానం ఆదేశిస్తే మల్కాజ్గిరి స్థానం నుంచి పోటీచేస్తానని మరోసారి ఈటల పేర్కొన్నారు.యాదగిరిగుట్టలో ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా బుధవారం ఈటల రాజేందర్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. మేడిగడ్డపై సీబీఐ విచారణ కోరిన కాంగ్రెస్.. అధికారం వచ్చాక మాట మార్చిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసి, తప్పుదోవ పట్టించి హామీలు ప్రకటించిందని మండిపడ్డారు. ఆశల పల్లకిలో ప్రయాణం చేసే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తోందని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ హామీలపై ప్రజల భ్రమలు తొలగుతున్నాయని అన్నారు ఈటల. ఉచిత బస్సు పథకంతో ప్రయాణికుల సంఖ్య, అక్యూపెన్సీ పెరిగినప్ప టికీ బస్సుల సంఖ్య పెరగలేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ హామీలపై ఆర్థిక నిపుణుల సలహాలు తీసుకున్నారా అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ అప్పుల కోసం కేంద్రం చుట్టూ తిరుగుతున్నారని ధ్వజమెత్తారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం పురోగతి సాధిస్తుందన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. హామీలు ఇవ్వకుండానే అమలు చేసిన గొప్ప వ్యక్తి ప్రధాని మోదీ అని.. రూ. 6300కోట్ల రూపాయాలతో మూత పడిన ఎరువుల కర్మాగారాన్ని ప్రారంభించారని ప్రశంసించారు. నిజమాబాద్లో పసుపు బోర్డు పెట్టి నేనున్నానని భరోసా ఇచ్చారని ప్రస్తావించారు. దక్షిణాన రూ. 26వేల కోట్లతో రిజినల్ రింగ్ రోడ్డు మంజూరు చేశారని తెలిపారు.'ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలకు కేసీఆర్ సమయం ఇవ్వకుండా ప్రజాస్వామ్యాన్నీ ఖూనీ చేశారు. కేసీఆర్ లక్ష రూపాయాల రుణమాఫీ ఐదేళ్ళ కాలంలో పూర్తి స్థాయిలో జరగలేదు. రెండు లక్షల రుణ మాఫీ ఒకటే దఫా చేయాలంటే సాధ్యం కానీ పరిస్థితి. గతంలో కేసీఆర్ జీతాలు ఇవ్వడానికి ఇబ్బంది పడ్డారు. రేవంత్ రెడ్డి ఇప్పుడు ఇచ్చిన హామీలను అరచేతిలో వైకుంఠం చూపెడతున్నారు. 400లకు పైగా ఉన్న హామీలను మరోసారి కాంగ్రెస్ చదువుకోవాలి.

## బుట్టా ఫౌండషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రికి ఫ్యాన్స్,బెడ్ షిట్స్ అందజేత..

-ఆసుపత్రి అభ్యున్నతికి కృషి చేస్తాం:ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి, ఎమ్మిగనూరు సమన్వయకర్త శ్రీమతి బుట్టా రేణుక..



విభారె న్యూస్ ఫిబ్రవరి 21 ఎమ్మిగనూరు.ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని,ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు పలు సమస్యలు తమ దృష్టికి తీసుకువచ్చారు. ఇందులో భాగంగానే ఆసుపత్రికి బుట్ట ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికు ఫ్యాన్స్,బెడ్ షీట్స్ అందజేసినట్లు ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి, ఎమ్మిగనూరు సమన్వయకర్త శ్రీమతి బుట్టా రేణుక పేర్కొన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వం వైద్య సిబ్బందికి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు ఆసుపత్రిలో రోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తాన్నారు. సీఎం జగనన్న ప్రభుత్వ హయాం లోనే ఎమ్మిగనూరు వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి నిధులు కేటాయించిరని, ప్రస్తుతం వంద పడకల ఆసుపత్రి నిర్మాణం ముగింపు దశకు వచ్చిందన్నారు.పేద ప్రజలు సేవా కార్యక్రమాలు చేస్తున్న బుట్టా ఫౌండషన్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుట్టా నీలకంఠప్ప,డాక్టర్లు, నాయకులు,కమిటీ సభ్యులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సేవలు

### ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 21-శిల్పా కుటుంబం గత 25 సంవత్సరాలుగా నిరంతరాయంగా నంద్యాలలో శిల్పాసేవాసమితిని ప్రారంభించి పలు సేవాకార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నది. ఇందులో భాగంగా శిల్పా సహకార్, శిల్పా మహిళా సహకార్ బ్యాంక్, శిల్పా మినరల్ వాటర్ ప్లాంట్స్, శిల్పా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్, శిల్పా రైతు సహకార్, బసెషెల్టర్స్ వంటి అనేక సేవాకార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈనేపథ్యంలో శిల్పా మహిళా బ్యాంక్ ఆద్వర్యంలో పేదింటి మహిళల ఆర్థిక స్వావలంభనకు, సాధికారతకు చేయూత అందిస్తూ అతితక్కువ వడ్డీలతో రుణాలను అందజేయడం జరుగుతున్నది. ఇందులో భాగంగా శిల్పా మహిళా బ్యాంక్ చైర్పర్సన్ నాగినిరవిసింగారెడ్డి ఆధ్వర్యంలో 211 మంది మహిళలకు29.87 లక్షల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పంపిణీ చేశారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సేవలందించేందుకు పోటీపడాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ డైరెక్టర్ పూర్ణిమ,మేనేజర్ హరిలీల, సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ రాజకీయాలపై అనాసక్తి

**మోడీకి వ్యతిరేకంగా అడుగేయని అధికార, విపక్షం**

అమరావతి,ఫిబ్రవరి21 ): దేశవ్యాప్తంగా మోడీకి వ్యతిరేకంగా ఆందోళనలు..ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నా ఎపిలో మాత్రం ఎక్కడా సందడి కానరావడంలేదు. ఆంధ్రప్రదేశ్లో బీజేపీ ఉనికి నామమాత్రమే అయినప్పటికీ కేంద్రంలో ఉన్న ఆ పార్టీ ప్రభుత్వ సహకారాన్ని అధికార వైసిపి, విపక్ష టిడిపి నేతలు నాయకులు కోరుకుంటున్నారు. కేసుల నుంచి బయటపడటానికి జగన్రెడ్డికి కేంద్రం అండ అవసరం. అందుకే ఆయన కేంద్రంతో పోరాడే స్థితిలో లేరని విమర్శలు ఉన్నాయి. గత నాలుగున్నరేళ్ల కాలంలో ఎక్కడా ఆయన కేంద్రంతో తగవు పడలేదు. ఏకకాలంలో జగన్రెడ్డితో, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంతో పోరాడే పరిస్థితుల్లో చంద్రబాబు లేరు. గత ఎన్నికలకు ముందు నరేంద్ర మోదీపైకి వ్యతిరేకంగా వెళ్లి ప్రస్తుత దుస్థితి కొనితెచ్చుకున్నామని తెలుగుదేశం నాయకులు బలంగా నమ్ముతున్నారు. ఈ కారణంగా బీజేపీ అనుకూల, వ్యతిరేక వైఖరి విషయంలో చంద్రబాబు ఆచితూచి వ్యవహరిస్తున్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190